జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
సోమవారం 19-5-2025 పేజీలు : 7

సిరిసిల్ల, మే 17: బ్యాంకు లింకేజీ రుణాల వడ్డీ రాయితీ బకాయిలు రాకపోవడంతో స్వశక్తి పొదుపు సంఘాల మహిళలకు నిరాశే మిగులుతోంది. గత ప్రభుత్వ హయాం నుంచి బ్యాంక్ లింకేజీ రుణాలకు సంబంధించిన వడ్డీ రాయితీ కోసం మహిళా సంఘాల సభ్యులు ఎదురుచూస్తున్నారు. తాజా కాంగ్రెస్ సర్కార్ స్వశక్తి సంఘాల సభ్యుల ఆర్థికాభివృద్ధిపై దృష్టి సారించి మహిళా శక్తి పథకం ద్వారా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఇదే క్రమంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతోనే రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మహిళా సంఘాలకు రెండు విడతలుగా రూ.8.37 కోట్లు విడుదల చేసింది. పాత బకాయిలు కూడా ఏదో సందర్భంలో ప్రభుత్వం విడుదల చేస్తుందని స్వశక్తి మహిళలు భావించారు. అయితే ప్రభుత్వం ఆ ఊసే ఎత్తకపోవడంతో పాత బకాయిలు లేనట్టేనా..? అనే సందిగ్ధం ఏర్పడింది. గత ప్రభుత్వ హయాంలో వడ్డీ విడుదల కోసం ఐదేళ్లుగా ఎదురుచూస్తూనే ఉన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వడ్డీ రాయితీ చెల్లిస్తుందని భావించినా తమ హయాంలోని బకాయిలు మాత్రమే విడుదల చేస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన వడ్డీ రాయితీ కోసం మహిళా సంఘాల సభ్యులకు నిరీక్షణ తప్పడం లేదు. పాత బకాయిల జోలికి కొత్త ప్రభుత్వం వెళ్లకపోవడంతో మహిళా సంఘాల సభ్యులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో 2020-21 నుంచి 2022-23 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన వడ్డీ రాయితీ బకాయి రూ.68.66 కోట్లకు చేరుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 9,963 స్వశక్తి సంఘాలు, 411 గ్రామసంఘాలు, 12 మండల సంఘాలు, వీటికి అనుసంధానం చేస్తూ జిల్లా సమాఖ్య కూడా పనిచేస్తోంది. స్వశక్తి సంఘాల పరిధిలో 1,12,637 మంది సభ్యులు ఉన్నారు. వీరికి ప్రతి సంవత్సరం కోట్లలోనే వడ్డీలేని రుణాలను అందిస్తూ గ్రామీణాభివృద్ధి సంస్థ ముందంజలో నిలుస్తోంది. స్వశక్తి సంఘాలకు బ్యాంక్ లింకేజీ అందించడంలో ఇబ్బందులు లేకపోయినా వడ్డీ రాయితీ మాత్రమే భారంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో 9,755 స్వశక్తి సంఘాలకు రూ.68.66 కోట్లు వడ్డీ రాయితీ రావాల్సి ఉంది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో 9,051 సంఘాలకు రూ 20.67 కోట్లు రాయితీ రావాల్సి ఉంది. 2021-22లో 9,001 సంఘాలకు రూ.25.78 కోట్లు, 2022-23లో 9,755 సంఘాలకు రూ.22.21 కోట్లు వడ్డీ రాయితీ రావాల్సి ఉంది.



# పాత బకాయిలు లేనట్టేనా...?

# ఆరోగ్యమే మహాభాగ్యం

- మక్కాన్సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి రాజ్ ఠాకూర్



ఎన్టిపిసి,( ప్రజాజ్యోతి), మే 18: రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ నాయకత్వంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చక్కుర్తి రమేష్ ఆధ్వర్యంలో కరీంనగర్ కు చెందిన మెడికవర్ ప్రైవేట్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఎన్టిపిసి 23వ డివిజన్లో మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంప్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మక్కాన్సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి రాజ్ ఠాకూర్ హాజరై మాట్లాడారు.

మిగతా 3లో...

## రైతుల పక్షాన ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటు

- అన్నదాతల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్..
- తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు..
- బీజేపీ నేత కందుల శ్రీనివాస్..

3



# సైడ్ డ్రైనేజ్ నిర్మించారు..మట్టి పోయడం మరిచారు

**- డ్రైనేజీ పనుల్లో నిర్లక్ష్యం కాంట్రాక్టర్ల పెత్తనం.. - డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), మే 18:** పైన పటారం లోన లొటారం అన్న తరహాలో ఉంది మంథని పట్టణం చైతన్యపురి కాలనీలోనీ సైడ్ డ్రైనేజీల నిర్మాణం పైకి సిమెంట్ తో అందంగా కనిపిస్తున్న నాణ్యతలో మాత్రం డొల్లతనం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి లక్షల రూపాయలు వెచ్చించి డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి నాసిరకం పనులతో నిధులు రాళ్లలో పోస్తున్నారు. ప్రభుత్వ పనులు నిర్వహిస్తున్నప్పుడు అధికారుల పర్యవేక్షణ కరువుఅవడంతో కాంట్రాక్టర్ అతని కింద పనిచేసే వారిదే రాజ్యమైంది. చేసిన పనులకు క్యూరింగ్ లేకుండానే నిర్మాణాలు చేపడుతున్నారు. మంథని పట్టణంలో గత కొద్ది రోజులుగా జరిగే అభివృద్ధి పనుల్లో భాగంగా నిర్మించే సైడ్ డ్రైనేజ్, ఇతర నిర్మాణాలు పర్యవేక్షణ చేయడంలో మున్సిపల్ అధికారులు కానీ ఇంజనీర్ అధికారులు గానీ పర్యవేక్షించి పరిరక్షించడంలో విఫలమవుతున్నారు. కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరించిన అడిగే వారు లేరని డ్రైనేజీలు నిర్మించి ఇరు పక్కల మట్టినీ పోయాక పోవడం వలన డ్రైనేజీలు దాటి ఇళ్లలోకి వెళ్లడం ఇబ్బందికరంగా మారిందని డ్రైనేజీల కొరకు గుంతలు తీసిన మట్టిని కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా రోడ్ల నిర్మాణంలో మరియు ఇతర ప్రైవేటు వ్యక్తులకు మట్టిని అమ్ముకునీ సొమ్ము చేసుకున్నారని తిరిగి డ్రైనేజీలకు ఇరుపక్కల మట్టిని పోయడం లేదని సైడ్ మట్టి పోయకపోవడం వలన డ్రైనేజీ నీరు బయటకు వచ్చి చెడు వాసన వస్తుందని ఇలాంటి నాసిరకం నిర్మాణంతో నిధులు వృధా అవుతున్నయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పనుల్లో పురోగతి మాట అటుంచితే నాణ్యత విషయంలోనూ కాంట్రాక్టర్లు కక్కుర్తి పడుతున్నారు. మంథని పట్టణంలో కాంట్రాక్టర్ల కక్కుర్తి అధికారుల అవినీతికి చిహ్నంగా నిలుస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డ్రైనేజ్, రోడ్డు పనుల్లో నిబంధనలు పాటించడం లేదు. అయితే ఈ పనుల్లో వాడే కంకర, ఇసుక, సిమెంట్ నాణ్యత లేకపోవడంతో పిండిగా ఉండే కంకర వాడుతున్నట్లు తెలుస్తుంది. కంకర వేసి రోలింగ్ చేసే క్రమంలో వాటర్ క్యూరింగ్ సక్రమంగా చేయడం లేదు. దీనివల్ల బరువైన



వాహనాలు ఈ డ్రైనేజీలపై వెళ్లడంతో దెబ్బతింటున్నాయి ప్రస్తుతం మంథని మున్సిపాలిటీలో నాసిరకం పనులతో నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది. డ్రైనేజీలకు ఇరువైపులా మట్టిని పూడ్చలేదని ఇట్టి విషయాన్ని మున్సిపాలిటీ ఏ ఇ కి పలుమార్లు తెలియజేసిన స్పందన కరువైందని ఈ విధంగా నాసిరకంగా డ్రైనేజీలు నిర్మించే ఇది వరకు నిర్మించిన డ్రైనేజీలకు ఇరువైపుల మట్టిని ఫిల్లింగ్ చేయని మంథని మున్సిపాలిటీ పరిధిలో నాణ్యత లేని నాసిరకం డ్రైనేజీలు నిర్మించే కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకోవాలని డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశారు.

# నాగేపల్లిలో పాక్స్ ద్వారా 1647.20 క్వింటాళ్ల వరి ధాన్య కొనుగోళ్లు

**- మంత్రి శ్రీధర్ బాబుకు నాగేపల్లి రైతుల కృతజ్ఞతలు**

**రామగిరి, మే 18 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక సహకార సంఘం (%్రూజూ%) ద్వారా ఏర్పాటు చేయడం పట్ల గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఐటీ, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ఒక పత్రిక ప్రకటనలో రైతులు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రంలో చోటు చేసుకున్న అవకతవకల నేపథ్యంలో రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారు. ఈ సమస్యలను అధిగమించి, రైతులకు న్యాయం జరిగేలా చూడాలని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, స్థానిక మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య ముదిరాజ్ లు మంత్రి శ్రీధర్ బాబుకు చేసిన. ఈ విజ్ఞప్తి మేరకు కమాన్పూర్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో కొత్తగా వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం ద్వారా రైతుల నుంచి ఒక్క గింజ తరుగు తీయకుండా 1647.20 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. దీనివల్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా రైతులు మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, సంబంధిత అధికారులకు, పాక్స్ చైర్మన్ ఇనుగంటి భాస్కరరావుకు, సిబ్బందికి, హమాలీలకు నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజల దాహం తీర్చిన మాజీ సర్పంచ్ లావణ్య

**రామగిరి, మే 18 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలం ముస్త్యాల గ్రామం ఎస్సీ కాలనీలో మంచినీటి కొరత నివృత్తి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు. కాలనీలో ఉన్న రెండు బోర్లు చెడిపోయి, కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంలో లావణ్యను సహాయం కోరగా, ఆమె తక్షణమే స్పందించి స్వయంగా బోర్లు మరమ్మత్తులు



చేయించించారు. పదవి ఉన్నా లేకున్నా, గ్రామ సేవే నా ధ్యేయం అని లావణ్య స్పష్టం చేశారు. ప్రజల పట్ల ఉన్న బాధ్యతను మరువకుండా, నిరంతరంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటానని ఆమె పేర్కొన్నారు. కాలనీవాసులు లావణ్య తక్షణ చర్యపై సంతోషం వ్యక్తం చేశారు.

## ఉదారతకు మారు పేరైన పెండ్యాల మహేష్ కుమార్




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 18:** సామాజిక సేవలో ఓ అడుగు ముందుండే నాయకుడు, మానవత్వానికి ప్రతిరూపంగా నిలుస్తున్న కరీంనగర్ జిల్లా మేరు సంఘం అధ్యక్షుడు పెండ్యాల మహేష్ కుమార్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. రాయుళ్ల వెంకటేష్ పెద్ద కుమార్తె రాయుళ్ల దీపిక వివాహం సందర్భంగా, పెండ్యాల మహేష్ కుమార్ వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. కేవలం బియ్యం ఇవ్వడమే కాదు... తమ కుటుంబంలో జరిగే శుభకార్యంలో పరోక్షంగా పాలుపంచుకుంటూ తన సేవా మానవత్వాన్ని మరోసారి రుజువు చేశారు. కార్యక్రమానికి రాష్ట్ర మేరు సంఘం నాయకులు సోమ శేఖర్ కిషన్, జిల్లా కార్మిక సంగం అధ్యక్షులు గూడూరు రాజు, జర్నలిస్ట్ గూదురు లవన్ కుమార్ నగర కార్యదర్శి ఓదెల లక్ష్మీనారాయణ, ఓదెల రమేష్, సూర్య టైలర్స్ తదితరులు హాజరై ఈ ఉదార చర్యను అభినందించారు. పెండ్యాల మహేష్ కుమార్ సేవా తపస్సు మేరు సంఘానికి గర్వకారణంగా నిలుస్తోంది. ఆత్మీయత, మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనంగా ఆయన్ను మేరు సంఘం అభినందిస్తోంది.


## హిందూ ఏక్తా యాత్ర సన్నాహాక సమావేశం



**కొనరావుపేట మే.18(ప్రజా జ్యోతి)** ఈనెల 22 న జరగబోయే ఏక్తా యాత్రకు బిజెపి నాయకులు కార్యకర్తలు పార్టీలకు అతీతంగా తరలి రావాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ అన్నారు మండల కేంద్రంలోని ధర్మారం శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏక్తా యాత్రకు హిందూ యువత నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని హిందువుల సత్తా చాటాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి నాయకులు సురేష్ ఎడ్ల సుధాకర్ తీగల రవీందర్ గౌడ్ వేల్పుల తిరుపతి బూత్ అధ్యక్షులు మైపాల్ మల్లేశం విజయ్ శ్రీనివాస్ మల్లేశం నోముల భాస్కర్ రెడ్డి పాలకుర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు

## నూతన దంపతులను ఆశీర్వదించిన టీవీపిసి జెఎసి నాయకులు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే 18:**



తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కార్మికుల జెఎసి కో కన్వీనర్ కృష్ణమాచారి చెల్లెలు తేజశ్రీ - రమేష్ లకు ఆదివారం రాజన్న సిరిసిల్లలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకలకు టీవీపిసి జెఎసి చైర్మన్ ఈశ్వర్ రావు, తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నలువాల స్వామి ,జెఏసి పెద్దపల్లి జిల్లా నాయకులు దుర్గం విశ్వనాథ్ లు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన దంపతులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతో సుఖసంతోషాలతో పదికాలాలపాటు వర్ధిల్లుతూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు.

## వాకర్స్‌అసోసియేషన్ అధ్యక్షుడు కార్యదర్శులుగా

## అయిల రమేష్, మంద శ్రీనివాస్ గౌడ్



**సుల్తానాబాద్ మే 18 (ప్రజా జ్యోతి)**
వాకర్స్ అసోసియేషన్ అధ్య క్షుడిగా ఐలరమేష్, రెండవసారి ప్రధాన కార్య దర్శిగా మంద శ్రీనివాస్ గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఆదివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగాఏ రాజేంద్ర ప్రసాద్ వ్యవహరించారు. వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఐల రమేష్, ప్రధాన కార్యదర్శిగా మంద శ్రీనివాస్‌గౌడ్, గౌరవ అధ్యక్షు లు అమ్మిని శెట్టి రాజలింగు, బైరగోని రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షు లుగా చొప్పరి సుమన్, కందునూరికుమార్ ఎలగందుల మల్లేశం, పల్ల సురేష్,ఎనగందుల ఎల్లయ్య, కోశాధికారి సుంక వేణు, సహాయ కార్యదర్శిగా పళ్ళ శ్రీనివాస్ ఎలిగేటి రమేష్ కొలిపాక రవీందర్ , ఉల్లంగుల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా కామని శ్రీకాంత్ ముఖ్య సలహాదారులు ఎం రాజేంద్రప్రసాద్, కొమరవెల్లి భాస్కర్, సుగుణాకర్, లీగల్ అడ్వైజర్‌గా కోడెం అజయ్, సర్వోత్తమ్ రెడ్డి, సత్యనారాయణ, కోచ్‌గా అంతర్జాతీయ క్రీడాకా రుడు గెల్లు మధు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం అట్టహాసంగా నిర్వహించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్..



**ముత్తారం మే,18 (ప్రజా జ్యోతి)**
మండల కేంద్రానికి చెందిన గూట్ల అరుణ- రమేష్ పుత్రిక నిహారిక- వంశీ వివాహము ఆదివారం రోజు జిల్లా కేంద్రంలోని స్వరూప గార్డెన్లో నిర్వహించగా ఈ వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మరియు మండల బి ఆర్ఎస్ నాయకులు హాజరై వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్ఎస్ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి మాజీ పి ఎస్సీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్రావు, సీనియర్ నాయకులు రాజాగట్టు సేటు, బిక్కినేని సుధాకర్ రావు, నాంసాని సమ్మయ్య, రామచంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో అడ్మిషన్లకు ధరఖాస్తుల స్వీకరణ

**జమ్మికుంట, మే18( ప్రజాజ్యోతి):**
కరీంనగర్ జిల్లాలోని షెడ్యూల్ కులాలకు చెందిన విద్యార్థులకు 2025-26 సంవత్సరమునకు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నాన్-రెసిడెన్షియల్ పథకం లో భాగంగా 1తరగతి, 5తరగతి ఇంగ్లీష్ మీడియం లోను, రెసిడెన్షియల్ 5వ తరగతిలో అడ్మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.. ప్రైవేట్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం విద్యా బోధనతో అడ్మిషన్ అందించబడును. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రెసిడెన్షియల్ పథకం లో విద్యార్థులకు ట్యూషన్, హాస్టల్ వసతి, భోజన వసతికి గాను ప్రతి విద్యార్థికి రూ.42,000/- చొప్పున అందిస్తామని, నాన్-రెసిడెన్షియల్ పథకం లో విద్యార్థులకు ట్యూషన్ గాను ప్రతి విద్యార్థికి రూ. 28,000/- చొప్పున చెల్లించబడునని అన్నారు. దరఖాస్తులు 22-06-2026, సాయంత్రం 5.00 గం. లోపు సమర్పించి సద్వినియోగం చేసుకోవలని కోరారు..

# రైతుల పక్షాన ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటు

**- అన్నదాతల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్..**

**- తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు.. - బీజేపీ నేత కందుల శ్రీనివాస్..**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే18**
రైతుల పక్షాన ప్రశ్నించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గానికి చెందిన బాదిత రైతులతో కలిసి శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి గళమెత్తారని, రైతుల పక్షాన నిలబడి స్థానిక ఎమ్మెల్యేను, అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించిన ఆయనపై కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను బీజేపీ నాయకులు, రైతులు తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గంలోని పలు ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని, కొనుగోలు చేసిన ధాన్యానికి గ్రేడింగ్ నిర్ణయించడంలో జాప్యం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల తరపున సమస్యలను బీజేపీ నాయకుడు సురేష్ రెడ్డి ప్రస్తావిస్తే,వాటికి సరైన సమాధానం చెప్పకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడటం సరికాదన్నారు. ఎమ్మెల్యే,ప్రభుత్వ అధికారులు ప్రజలకు,రైతులకు జవాబుదారీగా ఉండాలని శ్రీనివాస్ హితవు పలికారు. తమ తప్పులను సరిదిద్దుకుని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై ప్రశ్నిస్తే,వాటికి ప్రతివిమర్శ చేయాలి లేదా సమస్యలను పరిష్కరించాలి తప్ప అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ నేతల తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని స్పష్టం చేశారు. అలా చేయని పక్షంలో సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. సురేష్ రెడ్డి ఒక రైతుగా,ప్రజా సేవకుడిగా నిత్యం ప్రజల్లో ఉంటారని,ఆయన రాజకీయ ఎదుగుదలను జీర్ణించుకో లేని కాంగ్రెస్ నాయకులు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని శ్రీనివాస్ మండిపడ్డారు. అసత్య ఆరోపణలు,వ్యక్తిగత దూషణలను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

**కాంగ్రెస్ తీరుపై రైతుల ఆగ్రహం**
ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలులో జాప్యం,గ్రేడింగ్ లో జరుగుతున్న అవకతవకల గురించి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని రైతులు ఆసరి ఎర్రయ్య,గజే భాస్కర్ రెడ్డి తెలిపారు. తమ గోడును ఆలకించిన సురేష్ రెడ్డి ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా,పత్రికల ద్వారా వెలుగులోకి తెచ్చారని వారు గుర్తు చేశారు. అయితే, రైతుల పక్షాన నిలబడిన సురేష్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు,వ్యక్తిగత దూషనలు చేయడం సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ధోరణి మార్చుకోవాలని కాంగ్రెస్ నాయకులకు రైతులు సూచించారు. ఈ సమావేశంలో తీగల అశోక్ గౌడ్, కల్వల శ్రీనివాస్ రెడ్డి, కొల్లూరి సంతోష్, బొడ్డుపల్లి కుమార్, బొడ్డుపల్లి సంపత్, గాజా భాస్కర్ రెడ్డి, ఎర్రయ్య, యాతం అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం


**- మక్కాన్సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి రాజ్ ఠాకూర్**



**ఎన్టిపిసి,( ప్రజాజ్యోతి), మే 18:**
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ నాయకత్వంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చకుర్తి రమేష్ ఆధ్వర్యంలో కరీంనగర్ కు చెందిన మెడికవర్ ప్రైవేట్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఎన్టిపిసి 23వ డివిజన్లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మక్కాన్సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి రాజ్ ఠాకూర్ హాజరై మాట్లాడారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యం మంచిగా ఉంటే అన్ని ఉన్నట్టే అని అందుకే ప్రతి ఒక్కరూ ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా మెడికల్ క్యాంపు తో పేద ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం అభినందించదగ్గ విషయమని ఇట్టి కార్యక్రమానికి సహకరించిన మెడికవర్ ఆసుపత్రి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ నియోజకవర్గంలో ఆరోగ్య సమస్యలకు విషయంలో గాని మరి ఇంకా ఏ విషయంలో ఏ సమస్య ఉన్నా మమ్మల్ని సంప్రదిస్తే రాజ్ ఠాకూర్ అన్న సహకారంతో తప్పకుండా అండదండగా ఉంటామని ప్రజలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చకుర్తి రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకాష్ యాదగిరి యువకులు 23వ డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ ఆద్వర్యంలో

# నరేంద్ర మోది దిష్టి బొమ్మ దగ్ధం



**కొనరావుపేట:మే.18(ప్రజా జ్యోతి)**
బిజెపి ప్రభుత్వం నియంత పాలనకు నిరసనగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్టల్లో దళిత విద్యార్థులను రాహుల్ గాంధీని కలవనీయకుండా లోక్ సభ ప్రతిపక్ష నాయకులు ఎంపీ శ్రీ రాహుల్ గాంధీ కి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక మోడీ సర్కార్ బీహార్ రాష్ట్రం దర్భంగాలో అంబేద్కర్ హాస్టల్లో దళిత విద్యార్థులను రాహుల్ గాంధీ నీ కలవనీయకుండా కేంద్ర పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు పెట్టి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినందుకు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ సూచన మేరకు, వేములవాడ నియోజకవర్గం అధ్యక్షులు న్యాత నవీన్ గారి ఆదేశాల మేరకు నరేంద్ర మోడీ దిష్టి దహనం చేయడం జరిగింది బండి ప్రభాకర్ మాట్లాడుతూ మోడీ సర్కార్ రాహుల్ గాంధీ పర్యటనలను అడ్డుకోవడం సిగ్గు చేటని బిజెపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన రాహుల్ గాంధీ దేశ ప్రజల్లో ఉన్న ఆదరణను పోగొట్టలేరాని స్పష్టం చేశారు. త్వరలోనే మతతత్వ బిజెపి పార్టీకి దేశ ప్రజలు సరైన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు రాహుల్ గాంధీ మీద నమోదు చేసిన ఎఫ్ ఐ ఆర్ వెనక్కి తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ఒక్క బీజేపీ నాయకుడిని కూడా బయట తిరగనియ్యం అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కౌడగాని వెంకటేష్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు వెంకటేష్ యూత్ నాయకులు అబ్బసాని దినేష్,నవీన్ వద్దేపల్లెమధు,ములిగే నవీన్, గడిపెల్లి వినయ్, మాసం జనార్దన్, వేణు రెడ్డి, గొల్లపల్లి నవీన్, శేషు, పాకాల వినయ్, రాజు, గొట్టే ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టకు ముస్తాబైన శ్రీస్వయంభు

# పాంబండ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం

**22న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని స్వామివారి కళ్యాణం**


**ఈనెల 23న విగ్రహ ప్రతిష్ట**

**కోటి 50లక్షల రూపాయలతో అన్ని హంగులతో ఆలయ నిర్మాణం**

**మరో కొండగట్టుగా దిన దిన అభివృద్ధి చెందుతున్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం**


**శ్రీగురూజీ ఉమేష్ స్వామీజీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు**





**చిగురుమామిడి మే 18 (ప్రజా జ్యోతి)**
కోరిన కోరికలు తీరుస్తూ భక్తుల కొంగుబంగారంగా వెలుగొందుతున్నటువంటి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం ఆలయ ప్రతిష్టకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు శ్రీ శ్రీ శ్రీ గురుజీ హుమేష్ స్వామీజీ తెలిపారు.ఆదివారం గురూజీ ఉమేష్ స్వామి మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా చాలా అరుదైన నాగసర్ప పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఈనెల 23న ప్రతిష్టించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.దాదాపు కోటి 50లక్షల రూపాయలతో రాతి శిలలతో అన్ని హంగులతో భక్తులు మెచ్చే విధంగా అందంగా నిర్మించారు.2015వ సంవత్సరం లో చిగురుమామిడి,సుందరగిరి గ్రామాల శివారు మధ్యలో గల పాంబండపై ఈ పంచముఖ ఆంజనేయస్వామి స్వయంభుగా వెలిసినట్లు చెప్పారు.10సంవత్సరాల కాలంలో లక్షలాది మంది భక్తుల నమ్మకాన్ని నిలబెడుతూ మరో కొండగట్టుల దినదిన అభివృద్ధి చెందుతుందని స్వామీజీ వివరించారు.ఈనెల 20న ఉత్సవమూర్తుల గ్రామ ఊరేగింపు,21న గోపూజ, పుణ్య వాచనము,దీక్ష స్వీకరణ, అగ్ని ప్రతిష్ట, హెూమాలు,సాయంత్రం జలదివాసం,22న గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆలయం వద్ద 11గంటలకు శ్రీ సువర్చల సహిత ఆంజనేయస్వామి కళ్యాణ మహోత్సవం ఉంటుందని తెలిపారు. ఈనెల 23న శుక్రవారం ఉదయం యాగశాలలో నిత్య ఆరాధనలు మహా పూర్ణహుతి, ఆలయ ప్రతిష్ట లో విగ్రహ ప్రతిష్ట, శ్రీ సీతారామచంద్రస్వామి శాంతి కళ్యాణ మహోత్సవంను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఆలయంలో మరికొన్ని దేవుళ్ళ విగ్రహాలను ప్రతిష్టిచ్చేందుకు ఏర్పాటు చేశామని తెలిపారు.స్వామి వారి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.ప్రతిరోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.ప్రతినెల ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి షష్టిలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని స్వామి వారు గుర్తు చేశారు.ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనుకునే భక్తులు ధన రూపేనా,వస్తు రూపేనా అందజేసి ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు.

## వివాహ వేడుకల్లో పాల్గొనీ నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**ముత్తారం మే ,18 (ప్రజాజ్యోతి)**
మండలంలోని పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు ముత్తారం గ్రామానికి చెందిన గూట్ల అరుణ రమేష్- కూతురు నిహారిక వివాహము ఆదివారం రోజు జిల్లా కేంద్రంలోని స్వరూప గార్డెన్ లో, మరియు ఆడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఆవునూరి విమల- మొండయ్య కూతురు శ్రావణి- తిరుపతి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మండల యూత్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు వాజిద్ పాషా, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్, మండల రవీందర్, ఆకోజ్ అశోక్, ఉప్పు శంకర్. తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించరు.

## శ్రీ భగవతి యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక

**-సామాజిక సేవే శ్రీ భగవతి యూత్ ధ్యేయం**

**-శ్రీ భగవతి యూత్ ప్రెసిడెంట్ కంకటి రవి గౌడ్**

**ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి), మే 18:**
స్థానిక కృష్ణానగర్ శ్రీ భగవతి యూత్ నూతన కార్యవర్గ సభ్యుల సమావేశం ఆదివారం ఎన్టిపిసి శ్రీ మై గ్రాండ్ హెూటల్ బ్యాంకెట్ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో భగవతి యూత్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా, అధ్యక్షులుగా కాంకటి రవి గౌడ్, ప్రధానకార్యదర్శిగా పైడి సాయికుమార్, కోశాధికారిగా చంద్రశేఖర్ గౌడ్, అధికార ప్రతినిధిగా మాచిడి మహేందర్ గౌడ్ లతో పాటు మరికొంత మందినీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామగుండం కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ మాట్లాడుతూ 17 ఏళ్లుగా భగవతి యూత్ ప్రజా సేవలో ఉంటూ, సేవా స్ఫూర్తితో ముందుకు సాగుతూ వస్తుందని తెలిపారు. శ్రీ భగవతి యూత్ అధ్యక్షుడు కంకటి రవి గౌడ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో శ్రీ భగవతి యూత్ సేవలు మరింత విస్తృతంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో చేపడతామన్నారు. శ్రీ భగవతి యూత్ లో ఎవరైనా సభ్యులుగా చేరి సమాజ అభివృద్ధికి తమ వంతుగా తోడ్పాటు అందించాలని కోరారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కూడా కృష్ణా నగరే కాకుండా ఎన్టిపిసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా పరిష్కరించడంలో శ్రీ భగవతి యూత్ అగ్ర భాగాన నిలుస్తుందన్నారు. అనంతరం నూతన కార్యవర్గంను అతిథులు సన్మానించగా, కార్యక్రమ అతిథులను కార్యవర్గం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నడిపెల్లి సాగర్ రావు, వోల్లాల సురేష్, పెట్టేం శ్రీనివాస్, రాధిక తిరుపతి,ఆడెపు పరందాము తదితరులు పాల్గొన్నారు.



### చిగురుమామిడిలో ఆకట్టుకున్న
## చిరుతల రామాయణం



**చిగురుమామిడి మే 18 (ప్రజాజ్యోతి)**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని మాహాత్మ గాంధీ విగ్రహం వద్ద మూడు రోజులపాటు కళాకారులు వేసిన చిరుతల రామాయణం నాటక ప్రదర్శన గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకుని ఆలోచింపజేసింది. చిరుతల రామాయణం నిర్వహణ పర్యవేక్షణ కమిటీ పెనుకుల తిరుపతి,చిరుతల రామాయణం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చెరుకు సంజీవ్ ల ఆధ్వర్యంలో దాదాపు 15మంది కళాకారులు తమ తమ పాత్రల్లో జీవించారు.చిరుతల రామాయణంలో జనక మహారాజు,రాముడు,లక్ష్మణ,భరత శత్రుజ్ఞుడు, సీత,ఆంజనేయుడు రావణబ్రహ్మ, తదితర పాత్రలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.కళాకారులను ప్రభుత్వ అన్ని రకాలుగా ఆదుకోవాలని మండలంలోని పలువురు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్ల కొమురవెల్లి,మాజీ జెడ్పిటిసి అందే స్వామి,వడాల శ్రీనివాస్ గౌడ్,సత్యనారాయణ రెడ్డి,మల్లం నరసయ్య,మల్లం బాలయ్య, మల్లము స్వామి,మల్లం శ్రీను, నిలిగొండ కిషన్,నిలిగొండ సదానందం,వద్లూరి నరేష్,చెరుకు మొండయ్య,చెరుకు రాజు, సత్తయ్య,తదితరులు వివిధ రకాల వేషధారణలకు జీవం పోశారు.

## డీకే మార్ట్ వార్షికోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్



**జమ్మికుంట, మే 18 (ప్రజాజ్యోతి) :**
జమ్మికుంట పట్టణంలో గత సంవత్సరం ప్రారంభించిన డీకే మార్ట్ ప్రజల ప్రశంసలు పొందడం అభినందనీయమని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. డీకే మార్ట్ ప్రారంభించి మొదటి సంవత్సరం పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవ వేడుకలను యజమాన్యం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రణవ్ హాజరయ్యారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన ప్రణవ్ మాట్లాడుతూ, డీకే మార్కెట్ యాజమాన్యం కష్టపడి గత ఏడాది ప్రారంభించిన ఈ షాపు దినదిన అభివృద్ధి చెందుతూ ప్రజలకు నాణ్యమైన సరుకులను షాపు యజమాన్యం అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. వినియోగదారులకు నాణ్యమైన సరుకులతో సరసమైన ధరలకు అందిస్తూ ముందుకు వెళ్లాలని తెలిపారు. అనంతరం డీకే మార్కెట్ యాజమాన్యం ప్రణవ్ బాబు ను శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో డీకే మార్ట్ యాజమాన్యం బూర కరుణాకర్ ధనలక్ష్మి తోపాటు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు సారంగపాణి పొనగంటి మల్లయ్య యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు నాయకులు పొన్నగంటి మల్లయ్య పాతకాల అని ల్ పాతకాల ప్రవీణ్ పాతకాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం - 13ఏళ్ళ కి ఒకే వేదికపై కలిసిన విద్యార్థులు**



**జమ్మికుంట,మే18(ప్రజాజ్యోతి):**
జమ్మికుంట మండలం తనుగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2011-2012 సంవత్సరం లో పది తరగతిచదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం 13 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు... వివిధ ప్రాంతాలలో ప్రభుత్వ, ప్రైవేటు వృత్తులలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని తమ మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. తమ బాల్య మిత్రులను, ఉపాధ్యాయులను కలుసుకోవడంతో చిన్ననాడు గడిపిన విశేషాలు ఆడిన ఆటలు పాడిన పాటలు చిలిపి చేష్టలు నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులతో ఆనందంగా గడిపారు. తమ మొబైల్ ఫోన్ లో సెల్ఫీ ఫోటోలు తీసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పి పాఠాలు బోధించి మార్గ దర్శకులుగా నిలిచిన ఆనాటి గురువుల అడ్రెస్ లు తెలుసుకొని వారిని పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఆహ్వానించి శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి విద్యార్థులంతా కలిసి ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా గురువులు మాట్లాడితే గతంలో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను గుర్తుపెట్టుకుని పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆహ్వానించడం గొప్ప విషయమని అన్నారు.. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,ఆకినపెల్లి వెంకటేశ్వర్లు, మంగళపల్లి సంపత్, చెన్న బోయిన సమ్మయ్య,మారేపల్లి విజయ కుమారి, పూర్వ విద్యార్థులు బిజిగిరి సాయినాథ్, జూపాక శ్యామ్, వంశీ, సందీప్, గోనే ప్రశాంత్, రుద్రవరం అనూష, ఇంగే వనిత, స్వప్న, వరలక్ష్మి, గిరిబాబు, వంశీకృష్ణ, మారేపల్లి ప్రశాంత్, శ్రీకాంత్, సుమంత్, మహేష్, తోట లావణ్య, జ్యోత్స్న, స్వప్న, భార్గవి, రమ్య అనుముల శ్రీకాంత్ తిరుమల రావు, బెజ్జాల వేణు, జంపయ్య, రాజేష్, బొల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలు.. పూడ్చిన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పరశురామారావు



**జమ్మికుంట, మే 18**
జమ్మికుంట మండలం చిన్న కొమటిపల్లి రోడ్డు నుండి వావిలాల, బెల్లంపల్లి మంచిర్యాల కి నిత్యం రవాణాతో రద్దీగా ఉండే రహదారిలో గుంత ఉండడంవల్ల నిత్యం రవాణాదారులకి ఇబ్బంది కలిగిస్తూ అతి ప్రమాదకరంగా ఉండడంతో గమనించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరశురామారావు దగ్గర ఉండి ఆ గుంత ను గూర్చి వేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుపై ఉన్న గుంతకి సంబంధించిన విషయాన్ని ఆర్ అండ్ బి అధికారులకు పలుమార్లు చెప్పిన ఫలితం లేనందున జమ్మికుంట మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమనేని పరశురామ్ రావు ప్రమాదాలు జరుగకుండా చొరవ తీసుకొని ఆ గుంత ను జెసిబి సాయంతో మొరం తో నింపి మరమ్మత్తులు చేయించారు. ఈ విషయాన్ని హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కారం అయ్యేవిధంగా తన వంతుగా కృషి చేస్తానని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోతె శంకర్, సంపత్ రావు, శ్రీనివాస్ రావు, తిరుపతి పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ

**జగిత్యాల, మే18,ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలోని శ్రీ సూర్య ధన్వంతరి ఆలయంలో ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినంను పురస్కరించుకుని విశేషంగా పల్లకి సేవ ను ఘనంగా నిర్వహించారు ఆలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు వివరిస్తూఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది అని అన్నారు అలాగేసూర్య భగవానుని గురించి వివరిస్తూ సూర్యుడు నవగ్రహాలలో ప్రముఖగ్రహంగాభావించబడతాడు ఆయనను ప్రకాశానికి, ఆరోగ్యానికి, విజ్ఞానానికి, పితృబలానికి ప్రాతినిధ్యంగా పరిగణిస్తారు. సూర్యదేవుని వారమంతట్లో మొదటి రోజు అయిన ఆదివారం ఆరాధిస్తారుయింతటి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరంభక్తుల నడుమ ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఫౌండర్, చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోద్నాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు నాయిని విద్యాసాగర్ రావు, ప్రధాన కార్యదర్శి వడ్ల గట్ట శంకర్, ధర్మకర్తల భారతల సాగర్, దేవదాస్, రాజేష్, అర్చకులు చిలక ముక్కు నాగరాజు భక్తులు తదితరులు పాల్గొన్నారు

### మదేలేశ్వర స్వామి మహోత్సవానికి
## హాజరైన చల్మెడ



**కోనరావుపేట మే.18.(ప్రజాజ్యోతి)**
వేములవాడ రూరల్ ఫాజుల్ నగర్ గ్రామంలో నిర్వహిస్తున్న మదేలేశ్వర స్వామి మహోత్సవానికి టిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహా రావు సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోస్కుల రవి సెస్ డైరెక్టర్ దేవరజమ్ నాయకులు తిరుపతి హనుమాడ్లు మాజీ సర్పంచులు వేణు తిరుపతి సుమన్ శ్రీనివాస్ రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పుచ్చలపల్లికి సాటి ఎవరూ లేరు...

### ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు సుందరయ్య

### ప్రజాసేవకు అంకితమై ఆడంబరాలకు ఆర్భాటాలకు దూరముగా ఉంటూ రాజకీయం చేసిన ఘనుడు

### నేడు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే 18:** ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు,అసాధారణ వ్యక్తి నిష్కళంక దేశభక్తుడు ప్రజాక్షేమమే పరమావధిగా ఉద్యమమే ఊపిరిగా ప్రజాసేవకు అంకితమై ఆడంబరాలకు ఆర్భాటాలకు దూరముగా ఉంటూ సుమారు ఆరు దశాబ్దాలకు పైగా రాజకీయ జీవితాన్ని గడిపిన మహోన్నత వ్యక్తి సుందరయ్య. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు.కులవ్యవస్థను నిరసించిన ఈయన అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి, కానీ తనపేరులోని లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకొని ,సహచరులచే "కామ్రేడ్ పి.ఎస్." అని పిలిపించుకొనేవారు. ఇతను నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ-ఎం లోని ముఖ్య నాయకురాలు.పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో ఒక భూస్వామ్య కుటుంబంలో. వెంకటరామిరెడ్డి, శేషమ్మ దంపతులకు 1913 మే ఒకటవ తేదీన జన్మించాడు మే ఒకటవ తేదీ అయన జయంతి సందర్భముగా ఆ మహనీయుడిని స్మరించుకుందాము ఇంకో ప్రత్యేకత ఏమిటి అంటే ఈయన వర్ధంతి కూడా మే నెలలోనే(మే 19) . ఆరేళ్ళ వయసులో తండ్రి మరణించాడు. ప్రాథమిక విద్యను వీధిబడిలోనే పూర్తిచేసాడు. తరువాత అక్కయ్య వాళ్ళ ఇంటివద్ద ఉంటూ తిరువళ్ళూరు, ఏలూరు, రాజమండ్రి, మద్రాసు లలో చదివాడుగాంధీజీ నాయకత్వం పట్ల ఆకర్షితుడై, సుందరయ్య 1930లో తన 17వ యేట ఉన్నత పాఠశాల రోజుల్లోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నాడు. సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలలోను, ఉప్పు సత్యాగ్రహం లోను, సహాయ నిరాకరణోద్యమం లోను పాల్గొని కారాగార శిక్ష అనుభవించాడు. అతనిని నిజామాబాద్, బోర్స్టల్ స్కూలులో ఉంచారు. ఆ సమయంలో అతనికి కమ్యూనిస్టులతో పరిచయం ఏర్పడింది. విడుదల అయినాక తన స్వగ్రామంలో వ్యవసాయ కార్మికులను సంఘటితం చేయడానికి కృషి చేశాడు. అమీర్ హైదర్ ఖాన్ స్ఫూర్తితో సుందరయ్య భారతీయ కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. అప్పటికి ఆ పార్టీ నిషేధంలో ఉంది. 1930 దశకంలో దినకర్ మెహతా, సజ్జద్ జహీర్, ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్, సోలీ బాట్లివాలా వంటి ప్రముఖ కమ్యూనిస్టు నేతలు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ జాతీయ కార్య నిర్వాహక వర్గం సభ్యులుగా ఉండేవారు. సుందరయ్య కూడా వీరితో చేరి, క్రమంగా కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కార్యదర్శి అయ్యాడు. ఈయనను "కమ్యూనిస్టు గాంధీ" అనేవారు. అమీర్ హైదర్ ఖాన్ అరెస్టు తరువాత దక్షిణాదిలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించే బాధ్యతను పార్టీ కేంద్ర కమిటీ సుందరయ్యకు అప్పగించింది. ఈ సమయంలోనే కేరళకు చెందిన నంబూద్రిపాద్, కృష్ణ పిళ్ళై వంటి నాయకులు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీనుండి కమ్యూనిస్టు పార్టీలోకి మారారు. సుందరయ్య ఆంధ్ర ప్రాంతంలో కమ్యూనిస్టు శాఖను ప్రారంభించాడు. ఇతర రాష్ట్రాలలో కమ్యూనిస్టు శాఖల ప్రారంభానికి కూడా స్ఫూర్తినిచ్చాడు. 1936లో అఖిల భారత కిసాన్ సభ ప్రారంభించిన వారిలో సుందరయ్య ఒకడు. ఆ సభకు సంయుక్త కార్యదర్శిగా కూడా ఎన్నికయ్యాడు. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటీషు ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీని నిషేధించినపుడు, 1939 నుండి 1942 వరకు, నాలుగేళ్ళు అజ్ఞాతంలో గడిపాడు. పెళ్ళి చేసుకున్న తర్వాత సంతానం కలిగితే తన ప్రజాసేవకు ఆ బంధాలు, బాంధవ్యాలు అడ్డుతగులుతాయని పెళ్ళికాగానే కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకొన్నాడు అలాంటి త్యాగము మహాభారత ములో భీష్ముడు మాత్రమే చేయగలిగాడు.తండ్రినుంచి వంశపారంపర్యంగా లభించిన ఆస్తిని నిరుపేద ప్రజలకు పంచివేశాడు.పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్ళేవాడు.పార్లమెంటు భవనంలో చప్రాసీల సైకిళ్లతోపాటు ఇతని సైకిలు కూడా స్టాండులో ఉండేది. రాష్ట్ర విధానసభలోనూ అదే సైకిలును ఉపయోగించాడు గాంధీజీ నిరాడంబరత, ప్రకాశం వంటి ప్రజా సాన్నిహిత్యం, పటేలు వంటి పట్టుదల, నెహ్రూ వంటి రాజకీయ పరిణతి సుందరయ్యలో ఉన్నాయని పాతతరం నాయకులు వర్ణిస్తారు1943లో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం ఎత్తివేశారు. బొంబాయిలో మొదటి పార్టీ కాంగ్రెస్ జరిగింది. తరువాత రెండవ పార్టీ కాంగ్రెస్ కలకత్తాలో జరిగింది. రెండుసార్లు కేంద్ర కమిటీ సభ్యునిగా సుందరయ్య ఎన్నికయ్యాడు. కలకత్తా సమావేశంలో పార్టీ సాయుధ పోరాటంను సమర్ధిస్తూ తీర్మానం చేసింది. దీనిని "కలకత్తా థీసిస్" అంటారు. అప్పటి సాధారణ కారదర్శి బి.టి.రణదివే ఈ తీర్మానాన్ని బలంగా సమర్ధించాడు. తత్ఫలితంగా కమ్యూనిస్టు కార్యకర్తలు ఆయుధాలను సమకూర్చుకోవడం ప్రారంభించారు. త్రిపుర, తెలంగాణ, తిరువాన్కూరు ప్రాంతాలలో సాయుధ పోరాటాలు జరిగాయి. వీటిలో అత్యంత ప్రముఖమైనది తెలంగాణా సాయుధ పోరాటం ఆ పోరాటం చివరి దశలో 1948 నుండి 1952 వరకు సుందరయ్య అజ్ఞాతంలో గడిపాడు.1952 లో సుందరయ్య మద్రాసు నియోజక వర్గం నుండి పార్లమెంటు రాజ్యసభకు ఎన్నికయ్యాడు. పార్లమెంటులో కమ్యూనిస్టు వర్గానికి నాయకుడయ్యాడు. తరువాత రాష్ట్ర శాసనసభకు ఎన్నికై, 1967 వరకు శాసన సభా సభ్యునిగా కొనసాగాడు. మళ్ళీ కొంత కాలం విరామం తరువాత 1978 లో శాసన సభకు ఎన్నికై, 1983 వరకు శాసన సభ సభ్యునిగా ఉన్నాడు. 1952 లో ప్రత్యేక పార్టీ సమావేశంలో మళ్ళీ కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యాడు. పార్టీ అత్యున్నత స్థాయి సంఘమైన "పొలిట్ బ్యూరో" సభ్యునిగా కూడా ఎన్నికయ్యాడు. విజయవాడలో జరిగిన మూడవ పార్టీ కాంగ్రెసులోను, పాలక్కాడ్‌లో జరిగిన నాలుగవ పార్టీ కాంగ్రెసులోను కూడా కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యాడు. 1962 లో చైనా భారతదేశం యుద్ధం సందర్భంగా, పార్టీ నాయకత్వంలో ఎస్.ఎ. డాంగే వర్గం భారత ప్రభుత్వాన్ని సమర్ధించింది. అంతే కాకుండా చైనా, రష్యా విభేదాలు తలెత్తిన నేపథ్యంలో డాంగే వర్గం రష్యాకు అనుకూలమైన పంథాను సమర్ధించింది.విభేదాల ఫలితంగా అక్టోబరు-నవంబరు 1964 లో జరిగిన 7వ పార్టీ కాంగ్రెస్‌లో భారతీయ కమ్యూనిస్టు పార్టీ చీలిపోయింది. అందులో లెఫ్టిస్టులనబడేవారు భారతీయ కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పేరుతో క్రొత్త పార్టీగా ఏర్పడ్డారు. ఆ పార్టీకి సుందరయ్య సాధారణ కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. మే 1966 వరకు నిర్బంధంలో ఉన్నాడు. 1975-1977 కాలంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ)ని ప్రకటించినపుడు అరెస్టును తప్పించు కోవడాని కోసం సుందరయ్య అజ్ఞాతంలోకి వెళ్ళాడు.. 1985, మే 19న మద్రాసులోని అపోలో ఆస్పత్రిలో పుచ్చలపల్లి కన్నుమూశాడు. హైదరాబాద్ భాగ్‌లింగంపల్లిలో ఆయన పేరుతో గ్రంథాలయం, ఆడిటోరియం, పార్కు ఏర్పాటయ్యాయి తను మరణించే సమయానికి సుందరయ్య ఆంధ్ర ప్రదేశ్‌లో పార్టీ సాధారణ కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యుడు. అతని భార్య లీల సుందరయ్య కూడా సి.పి.ఐ.-ఎమ్ పార్టీలో ఒక ముఖ్య నాయకురాలు. తెలంగాణ ప్రజల పోరాటం - దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు.ఆంధ్ర ప్రదేశ్ ను ఆహారధాన్యాల మిగులు రాష్ట్రముగా ఎవరైనా పేర్కొంటే ఆయన ఒప్పుకొనే వారు కాదు. లక్షలాది నిరుపేదలు తిండి గింజలు లేక ఆకలితో అలమటిస్తూ ఉంటే మిగులు రాష్ట్రము ఎలా అవుతుంది అని ప్రశ్నించేవాడు.ఆ విధముగా నిత్యమూ పేదల బాగు కోసము అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడు సుందరయ్య.

## విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి

**కోనరావుపేట:మే. 18(ప్రజాజ్యోతి)**



విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతిచెందిన సంఘటన మండలం లోని కనగర్తి గ్రామం లో జరిగింది.బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం కనగర్తి గ్రామానికి చెందిన బడే స్వామిదాసు తన వ్యవసాయ క్షేత్రం వద్ద గోవులను పోషిస్తున్నాడు.స్వామిదాసు రోజు మాదిరిగానే తన ఆవులను పొలం వద్ద మేతకు కట్టేశాడు.ఒక ఆవు గ్రామ శివారులోని కనకదుర్గ రైస్ మిల్ వద్ద మేస్తుండగా తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కు ఎలాంటి కంచె లేకపోవడంతో పశుగ్రాసం మేయడానికి వెళ్లిన ఆవు విద్యుత్ షాక్ కు గురై ట్రాన్స్ ఫార్మర్ వద్ద మృతి చెందింది గమనించిన బాధిత రైతు పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలాన్ని పరిశీలించారు.బాధిత రైతుకు సుమారు రూ.50 వేల నష్టం జరిగినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు

## మండల కురుమ సంఘం
## నూతన కార్యవర్గం ఏర్పాటు



**మల్యాల (మే 18) ప్రజా జ్యోతి:** మల్యాల లో మండల కురుమ సంఘ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం జరిగాయి. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న పలువురు కురుమ నాయకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బైరి బీరయ్య, ఉపాధ్యక్షులుగా గుంటి విజయ్, ప్రధాన కార్యదర్శి గా ఏనుగుల రాజు, కోశాధికారిగా కేంద హనుమాన్ సంయుక్త కార్యదర్శిగా గా ఎలుక పెల్లి గంగమల్లు, సలహాదారులుగా శైవల్ల బీరయ్య, కడారి మల్లయ్య ,కడారి మల్లేష్ ఎన్నుకున్నట్లు కురుమ సంఘ గ్రామాల నాయకులు తెలిపారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులు కురుమ సంఘ అభివృద్ధికై పాటుపడి కురుమ సంఘాన్ని అభివృద్ధి పథంలో నిలబెడతామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కురుమ సంఘ పలు గ్రామాల సభ్యులు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి,పిఎంపి అధ్యక్షుడుగా వేముల నరేష్



**ధర్మపురి (మే 18)ప్రజా జ్యోతి :** ధర్మపురి మండల ఆర్ఎంపీ ,పిఎంపి అధ్యక్షుడు గా ధర్మపురి పట్టణానికి చెందిన వేముల నరేష్ ఎన్నికయ్యారు.ఆదివారం స్థానిక ఆర్ఎంపీ,పిఎంపి భవనం లో జిల్లా బాధ్యులు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మామిడాల రవీందర్ పై వేముల నరేష్ గెలుపొందారు.ప్రధాన కార్యదర్శి గా ఒడ్డెటి నరేష్, కోశాధికారి గా కడారి గంగాధర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా అధ్యక్షుడు అలనేని రాజేశ్వర్ రెడ్డి జిల్లా కోశాధికారి కంది చంద్రశేఖర్ రావు,జోనల్ అధికార ప్రతినిధి కుసుమ శంకర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అకుల నాగరాజు,తదితరులు పాల్గొన్నారు

## పలు ప్రారంభోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**మల్యాల (మే 18) ప్రజాజ్యోతి:**
మల్యాల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గాయత్రి కో – ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదివారం ప్రారంభించారు. అలాగే మండల కేంద్రంలో మహాలక్ష్మి టింబర్ షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి మాజీ జెడ్పీటిసి లు కొండపలకల రామ్మోహన్ రావు దారం ఆదిరెడ్డి ,మాజీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, యువజన,జిల్లా అధ్యక్షులు ముత్యంశంకర్ గౌడ్ ,మండల యువజన అధ్యక్షులు శనిగరపు తిరుపతి , మ్యాక లక్ష్మణ్ ,కంచర్ల లక్ష్మణాచారి, గుర్రం వెంకన్న , ముత్యాల నరసింహారెడ్డి ,సంత ప్రకాష్ రెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి ,తాటిపాముల జగదీశ్వర్, శ్రీనివాస్, బట్టు విజయ్ ,కోరేపు వెంకటేష్ ,కటుకూరి ప్రశాంత్, నాగులపేట సంజీవ్ కులకాని మారుతి కనకట్ల జలంధర్, ముదాం మల్లేశం మిలిటరీ శీను, నక్క అనిల్, గడి అనిల్, కటకం వినయ్, ఎండి మామ్, ప్రసాద్, బివి రమణ ,బండి రవి ,నల్లపు మల్లేశం, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



## పట్టడి కోయ గిరిజన సాంస్కృతి పుస్తక రచయిత వరలక్ష్మి కి ఘనంగా సన్మానం

**కొత్తగూడ మే 18 ప్రజాజ్యోతి**
కొత్తగూడ మండల కేంద్రం కొమరం బీమ్ హాల్ నందు "పట్టడి కోయ" గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు పై అధ్యయనం చేసిన కుంజ వరలక్ష్మి కొత్తగూడ మండల%శీ% ఈశ్వర గూడెం గ్రామానికి చెందిన వారు సూరవారం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం వరంగల్ లో ఎం. ఫిల్ గ పరిశోధన ఆధారంగా రూపొందించిన " పట్టడి కోయ గిరిజన సంస్కృతి–అధ్యయనం" పుస్తక ఆవిష్కరణ పంచాయతీ రాజ్ మంత్రివర్యులు డా. సీతక్క చేతుల మీదుగా హైదరాబాద్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ రోజు కొత్తగూడ మండల కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి " తుడుం దెబ్బ" ఆధ్వర్యంలో కుంజ వరలక్ష్మి ఆదివాసీ బిడ్డకు తుడం దెబ్బ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది... కార్యక్రమం లో పాల్గొన్న తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ నిరుపేద ఆదివాసీ కుటుంబం లో పుట్టిన కుంజ వరలక్ష్మి తమ జాతీ సాంస్కృతి సంప్రదాయలను వెలుగులోకి తీసుకు రావాలని " పట్టడి కోయ " రీఛార్స్ లో భాగంగా పుస్తకన్ని తీసుకురావడం జరిగింది. ఈ పుస్తకం ఆదివాసి సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భవిష్యత్తులో ఆదివాసి యువతీ యువకులు ఈ మార్గం లో నడవాలని సూచించడం జరిగింది.కార్యక్రమం లో తుడం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్క యాదగిరి, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము,పాల్గొన్నారు.

# మాత శిశు ఆసుపత్రి నిర్మాణం చేపట్టాం అని చెప్పిన మీరు.. ఎందుకు దానిని ప్రారంభించి వైద్య సేవలు మొదలుపెట్టలేదో చెప్పాలి

**రోడ్డు వెడల్పు పనులను కూడా..**

**ఎవరైతే వాళ్ళ పార్టీ నాయకులకు సంబంధించిన నిర్మాణాలను కూలగొట్టకుండా..**

**కేవలం పేద ప్రజల ఇళ్ళు అన్యాయంగా కూలగొట్టడం జరిగింది**

**అయిన రోడ్డు వెడల్పు పనులను పూర్తి చెయ్యలేదు**

**మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం**



**ధర్మపురి (మే 18)ప్రజా జ్యోతి :**
ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు సంగనభట్ల దినేష్, చిలుముల లక్ష్మణ్, వేముల రాజేష్ లు మాట్లాడుతూ ఆదివారం రోజున బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పైన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ధర్మపురిలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్మపురికి కనీసం నీటి సరఫరాకు శాశ్వత పరిష్కారం చూపించలేకపోయారని,కానీ లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే గా గెలిచిన వెంటనే మొదట ధర్మపురి ప్రాంతానికి శాశ్వత మంచి నీటి పరిష్కారం కొరకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి, జిల్లా ఇరిగేషన్,గ్రిడ్ అధికారులతో కలిసి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు నీటి కొరత లేకుండా చూడటం జరుగుతుందనీ,ఎక్కడ అవసరం ఉంటే అక్కడ బోర్వెల్స్ వేయించి నీటిని అందించడం జరిగిందని,అమృత్ స్కీం కింద ధర్మపురిలో వాటర్ ట్యాంకుల నిర్మాణం చేసి నీటిని సరఫరా చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసి ట్యాంకుల నిర్మాణాలు కూడా ప్రారంభించడం జరిగిందన్నారు.గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎప్పుడూ ధర్మపురి ప్రాంత అభివృద్ధి గురించి కనీసం పట్టించుకోలేదని,కేవలం గెలిచి 15 నెలల సమయంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసి చూపించామని,ఆర్థికంగా ఒక క్రమశిక్షణ లేకుండా రాష్ట్రాన్ని నడిపి నిండా అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చి కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రాన్ని అప్పజెప్పడం జరిగిందని,దాన్ని ఒక గాడిలో పెడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని,పలు శాఖల మంత్రులను నియోజవర్గానికి తీసుకువస్తూ ధర్మపురి నియోజకవర్గ అభివృధ్ధి గురించి వారి దృష్టికి విప్ లక్ష్మణ్ కుమార్ తీసుకెళ్లడం జరుగుతుందని,ఇటీవల మంత్రి సీతక్క చేతుల మీదుగా సుమారు 20 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని,శనివారం రోజున రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ని నియోజకవర్గానికి తీసుకువచ్చి,రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, రిజిస్టర్ కార్యాలయ ఏర్పాటు గురించి విన్నవించడం జరిగిందని,దానికి వారు కూడా సానుకూలంగా స్పందించారని, తిరిగి పునఃప్రారంభం చేయడానికి సాధ్యం కాదు అని చెప్పి పక్కకు పెట్టేసిన నైట్ కాలేజ్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి దాన్ని విప్ తిరిగి పునఃప్రారంభం చేయడం జరిగిందని,టీ యఫ్ ఐ డీ సీ నిధుల ద్వారా మున్సిపల్ లోని పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలను, కరెంట్ పోల్స్ పనులని ప్రారంభిచడం జరిగిందని, మాత శిశు ఆసుపత్రి నిర్మాణం చేపట్టాం అని చెప్పిన మీరు ఎందుకు దానిని ప్రారంభించి వైద్య సేవలు మొదలుపెట్టలేదో చెప్పాలని,రోడ్డు వెడల్పు పనులను కూడా ఎవరైతే వాళ్ళ పార్టీ నాయకులకు సంబంధించిన నిర్మాణాలను కూలగొట్టకుంట కేవలం పేద ప్రజల ఇళ్ళు అన్యాయంగా కూలగొట్టడం జరిగిందని,అయినప్పటికీ రోడ్డు వెడల్పు పనులను పూర్తి చెయ్యలేదని,రైతులు స్వయంగా అప్పటి మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ దగ్గరకు వెళ్ళి మిల్లర్లు కటింగ్ పేరుతో దోచుకుంటున్నారు అని మొరపెట్టుకుంటే వెళ్ళి మిల్లర్లతో మాట్లాడుకోండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పిన విషయం మీకు తెలీదా అని,రైతులను నిలువునా దోచుకున్న మీరు ఈ రోజు ఏ కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి చిన్న ఇబ్బందులు లేకుండా, పూర్తి పారదర్శకతతో,అధికారుల పర్యవేక్షణలో ధాన్యం కొనుగోళ్లు చేపట్టి,ప్రతి కొనుగోలు కేంద్రం వద్దకు నేరుగా విప్ లక్ష్మణ్ కుమారే వెళ్ళి రైతుల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్న లక్ష్మణ్ కుమార్ గురించి మాట్లాడటం దయ్యులు వేదాలు వల్లించిన విధంగా ఉందని,రానున్న మూడు నాలుగు మాసాల్లో మున్సిపల్ కి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని, పెద్దలు రత్నాకర్ రావు కమలాపూర్ వద్ద ఏర్పాటు చేసిన ఫిల్టర్ బెడ్స్ కూడా బిఆర్ఎస్ పార్టీ హయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందని,ప్రజలు బిందెలు పట్టుకొని రోడ్ల మీదకు వచ్చినప్పుడు ఫిల్టర్ బెడ్ గుర్తుకు వచ్చి,దాన్ని తాత్కాలికంగా ఏదో నామ మాత్రంగా మరమ్మతులు చేసి నీటిని సరఫరా చేయడం జరిగిందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ నుండి ఏం చేస్తుందిఅంటే స్వేచ్ఛయుతంగా ఎవ్వరైనా మా ఎమ్మెల్యే ని నేరుగా కలిసి సమస్యలను చెప్పుకునే అవకాశం కలిగిందని చెప్పవచ్చని,గత 10 సంవత్సరాల్లో కొప్పుల ఈశ్వర్ ను కలవాలంటే కింద స్థాయి నాయకులను మొదట కలిసి ఆ తర్వాత వారిని కలిసే అవకాశం ఉండేదని,కేవలం అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతి పక్ష నాయకులు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైశాఖమాసం ఆదివారం పురస్కరించుకొని ధర్మపురి పుణ్యక్షేత్రంలో అధిక సంఖ్యలో భక్తులు

**ధర్మపురి (మే 18)ప్రజా జ్యోతి**
వైశాఖమాసం ఆదివారం పురస్కరించుకొని జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రంలో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చినారు. ముందుగా గోదావరి నదిలో స్నానమాచరించి తదుపరి ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని అనుబంధ దేవస్థానంలో గల శ్రీ స్వామి వార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

